DYNAMIC EDITION
వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 2
బుధవారం, నవంబరు 8, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

మంత్రి కేటీఆర్ రోడ్డు షోలు ప్రారంభం

హైదరాబాద్ (వాయిస్ టుడే) : బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం నుంచి 28వ తేదీ వరకు తన ఎన్నికల ప్రచార కార్యాచరణ ప్రణాళికను విడుదల చేశారు. గత ఎన్నికలతోపాటు జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలోను అనుసరించిన ప్రచార వ్యూహాన్నే ఈ ఎన్నికల్లోనూ అమలు చేయనున్నారు. ఈ 20 రోజుల్లో జీహెచ్ఎంసీ పరిధిలో 16 నియోజకవర్గాల్లో రోడ్షోలు, మరో 14 నియోజకవర్గాల్లో రోడ్షోలతోపాటు బహిరంగ సభలు నిర్వహించనున్నారు. వీటితోపాటు హైదరాబాద్ సహా పలు నియోజకవర్గాల్లోని వివిధ వర్గాలతో సమావేశమవుతారు.

అరూరికి ఎదురుగాలి

నియోజకవర్గంలో వ్యతిరేక పవనాలు

సొంత పార్టీ నేతల నుంచే ప్రతికూలత

అభివృద్ధి అంతంత మాత్రమేనని ఆరోపణలు

వరంగల్ (వాయిస్ టుడే): అరూరి రమేష్ తెలంగాణలోనే అత్యంత మెజారిటీతో గెలుపొందిన నేతగా ప్రత్యేక గుర్తింపు పొందారు. వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి ఇప్పటికే రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచిన అరూరి ఈ సారి కూడా గెలిచి హ్యాట్రిక్ సాధించేందకు తన వ్యూహాలకు పదును పెట్టారు. అయితే అరూరి హ్యాట్రిక్ సాధిస్తాడా..? హ్యాట్రిక్ ఆశలకు గండి పడబోతోందా...? బీఆర్ఎస్‌కు వర్ధన్నపేట ప్రజలు బ్రహ్మరథం పడతారా..? ఈ సారి ఓటమిని చూపిస్తారా..? బీఆర్ఎస్‌లోని అంతర్గత కుమ్ములాటలు వర్ధన్నపేట ఎన్నికపై ప్రభావం చూపనుందా..?

వర్ధన్నపేట నియోజకవర్గానికి ప్రత్యేక రాజకీయ చరిత్ర ఉంది. 1957 నుంచి 2004 వరకు జనరల్ నియోజకవర్గంగా ఉన్న వర్ధన్నపేట నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2009 ఎన్నికల నుంచి ఎస్సీ రిజర్వుడు స్థానంగా మారింది. జనరల్‌గా ఉన్నప్పుడు ఈ నియోజకవర్గం నుంచి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఒక్కరే ఇప్పటి వరకు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచారు. పునర్విభజన అనంతరం ఎస్సీకి రిజర్వ్ కావడంతో 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా కొండేటి శ్రీధర్ గెలిచారు. తర్వాతి ఎన్నికలు 2009, 2014లో టీఆర్ఎస్ అభ్యర్థిగా అరూరి రమేశ్ గెలుపొందారు. ఈ సారికూడా గెలుపొంది హ్యాట్రిక్ సాధించి ఎర్రబెల్లి దయాకర్‌రావు రికార్డును సమం చేయాలనుకుంటున్నారు.

అరూరి రమేశ్ 2009లో ప్రజారాజ్యం పార్టీతో తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి ఆ పార్టీ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత టీఆర్ఎస్‌లో చేరి 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వర్ధన్నపేట నుంచి పోటి చేసి గెలుపొందారు. 2018 జరిగిన ఎన్నికల్లోనూ గెలుపొంది, 2022 నుంచి బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

మూడో సారి కూడా బీఆర్ఎస్ నుంచి టికెట్ సాధించుకున్న తరుణంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోని కొంత మంది బీఆర్ఎస్ నేతలు అరూరి రమేష్‌కు వ్యతిరేకంగా సమావేశాలు పెట్టి, అరూరికి టికెట్ ఇవ్వొద్దని బహిరంగంగానే డిమాండ్ చేశారు. వర్ధన్నపేటలో ఎమ్మెల్యే రమేష్ ఒంటెద్దు పోకడతో తాము విసిగి పోయామని, కార్యకర్తలకు, నాయకులను పట్టించుకున్నా పాపాన పోలేదని వారు మీడియా ముఖంగా ఎమ్మెల్యేపై తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల్లో అరూరి రమేష్‌కే టికెట్ కేటాయించారు. అసంతృప్తులను బుజ్జగించింది బీఆర్ఎస్ అధిష్టానం.

నివురు గప్పిన నిప్పులా కార్యకర్తలు

రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అహర్నిషలు పనిచేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో ఈ సారి అరూరి రమేష్‌పై వ్యతిరేక పవనాలు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. బయటికి బీఆర్ఎస్ కండువా కప్పుకుని తనచుట్టూ ప్రచారంలో ఉన్నప్పటికీ లోలోపల మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమినే కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. కేవలం కార్యకర్తలు, నాయకుల్లో మాత్రమే కాకుండా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజల్లో కూడా వ్యతిరేఖ భావన ఎక్కువగానే కనిపిస్తోంది. అయితే రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి పట్ల వ్యతిరేక భావన ఉండడం సహజమే కాని, ఇప్పుడు అది తాను గెలుపొందడానికి వీలు లేకుండా అధిక వ్యతిరేకత కనిపిస్తోంది.

ఎవరు గెలిస్తే మంచిదో నిర్ణయించి ఓటేయాలి

ముఖ్యమంత్రి కేసీఆర్

కాగజ్‌నగర్ (వాయిస్ టుడే): ఎన్నికలు వచ్చినప్పుడు ఆగమాగం కాకుండా.. ఎవరు గెలిస్తే మంచిదో నిర్ణయించి ఓటేయాలి.. ఆషామాషీగా, అలవోకగా ఓటు వేయొద్దని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అయింది. కానీ ఇప్పటి వరకు కూడా ప్రజాస్వామ్య ప్రక్రియ రావాల్సిన పరిణితి రాలేదు. ఏ దేశాల్లో అయితే ప్రజాస్వామ్యంలో పరిణితి వచ్చిందో ఆ దేశాలు చాలా బాగా ముందుకు పోతున్నాయి. మన దేశంలో ఇంకా ఆ పరిస్థితి లేదు. రావాల్సిన అవసరం ఉంది. ఎలక్షన్లు చాలా వస్తాయి పోతాయి. ఎన్నికల్లో ఎవరో ఒకరు గెలుస్తరు అందరికీ తెలసు. మీరు చాలా సార్లు ఓట్లేశారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి. ప్రతి పార్టీ తరపున ఒకరు నిలబడుతారు. కోనప్ప బీఆర్ఎస్ తరపు ఉన్నారు. 30న ఓట్లు పడుతాయి. 3న లెక్కింపు అయిపోతది. ఫలితం తేలుతుందన్నారు కేసీఆర్.

మీరు నిర్ణయం తీసుకోవాల్సి ఏందంటే అభ్యర్థి గుణగణాలు, సేవాతత్వం గురించి ఆలోచన చేయాలి. ఆ అభ్యర్థుల వెనుకాల ఏ పార్టీ ఉంది. వాటి చరిత్ర విధానాలు, ప్రజలు, రైతుల గురించి ఏం ఆలోచిస్తుంది..? అధికారం వస్తే ఎలా ప్రవర్తిస్తారో ఆలోచించాలి. ఎన్నికలు అయిపోగానే ప్రక్రియ ఆగిపోదు. ఇక్కడ గెలిచే ఎమ్మెల్యేతో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుంది. మీ ఓటు వజ్రాయుధం, చాలా విలువ ఉంటది. ఐదేండ్లు మీ తలరాతను రాస్తది. భవిష్యత్‌ను నిర్ణయిస్తది. అందుకే జాగ్రత్తగా ఓటు వేయాలి. ఆషామాషీగా, అలవోకగా వేయొద్దు. మంచి ఆలోచించే వారికి ఓట్లు వేయాలి. ఏ ప్రభుత్వం ఏం చేసిందో లెక్క తీసి ఓట్లు వేస్తే లాభం జరుగుతది. ప్రజాస్వామ్య పరిణితి పెరిగి, విచక్షణ జ్ఞానంతో ఎవరు గెలిస్తే మంచిదో నిర్ణయించి ఓటేయాలి అని ప్రజలకు కేసీఆర్ సూచించారు.

బరా బర్ ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతాం

ఆదిలాబాద్: ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దూసుకుపోతున్నారు. ప్రచారంలో భాగంగా ఈరోజు (బుధవారం) ఉట్నూర్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రజా గర్జన సభలో టీపీసీసీ చీఫ్ పాల్గొని ప్రసంగించారు. బరా బర్ ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని అన్నారు. ధరణిని రద్దు చేస్తే రైతుబంధు రద్దు అవుతుందని కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ధరణి ముసుగులో కేసీఆర్ కుటుంబం హైదరాబాద్ పరిసర భూములను కబ్జా చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ టికెట్లు అమ్ముకుంటున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కోట్ల రూపాయలు ఉన్నోళ్లకే బీఆర్ఎస్ – బీజేపీ టికెట్లు ఇస్తే, ఓట్లున్న వారికే కాంగ్రెస్ ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాణహిత ప్రాజెక్టును కేసీఆర్ దెబ్బ తీశారన్నారు. కాళేశ్వరం పేరిట లక్ష కోట్లు కేసీఆర్ దిగ మింగారని ఆరోపించారు. కేసీఆర్ ధన దాహానికి ప్రాణహిత ప్రాజెక్టు బలైందన్నారు. కాంగ్రెస్ కట్టిన కడెం, సదర్‌మాట్ ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించు కోలేదన్నారు. దళిత – గిరిజనుల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న ప్రేమ.. దేశంలో మరే పార్టీకి లేదని రేవంత్ అన్నారు. గిరిజనేతరుల భూములకు రక్షణ కల్పిస్తాం. వారికి రుణాలు ఇచ్చి ఆదుకుంటాం. లంబాడీలు, ఆదివాసీలు నాకు రెండు కళ్లలాంటి వారు. ఆదివాసీలు, లాంబాడాల మధ్య పంచాయితీ తెంచుతాం. కేసీఆర్ కు సూటిగా సవాల్ విసురుతున్నా. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారని నిరూపిస్తే మేం నామినేషన్లు వేయం. లేకపోతే ఇంద్రవెల్లి అమరుల స్థూపం సాక్షిగా ముక్కు నేలకు రాస్తారా? కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు.. హనుమంతుడి గుడి లేని ఊరు లేదు. తెలంగాణలో బీజేపీ కి 100 స్థానాల్లో డిపాజిట్లు రావు. దొరల తెలంగాణ పోయి ప్రజా తెలంగాణ కావాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు.

అట్టహాసంగా నర్సాపూర్‌లో గాలి అనిల్ కుమార్ నామినేషన్

నర్సాపూర్ (వాయిస్ టుడే): రెండు రోజుల్లోగా కాంగ్రెస్ అధిష్టానం నన్ను గుర్తించి బీఫామ్ తనకే ఇస్తుందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని అన్నీ మండలాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వేలాధి సంఖ్యలో నియోజకవర్గం కేంద్రమైన నర్సాపూర్ పట్టణానికి బుధవారం భారీగా తరలివచ్చారు. టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ టీపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి గారితో కలిసి నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ

నర్సాపూర్ నియోజకవర్గంలో మీ బిడ్డనై మీ ఇంటికివస్తున్న ఆశీర్వదించండి... నేను వేసే ప్రతి అడుగు నర్సాపూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసమే... నేను చేసే ప్రతి పని నర్సాపూర్ ప్రజల బాగు కోసమే అంటు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వేలాది మందితో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఓపెన్ టాప్ జీపుపై నిల్చోని ప్రజలకు అభివాదం ఆశేష జనవాహిని, కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు గోండ్రు కళాకారులు బ్యాండ్ మేళా తాళాలతో వాయిద్యాలతో డప్పు చప్పుల మధ్య నర్సాపూర్ చౌరస్తా నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు బాణాసంచా శబ్దాల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. నర్సాపూర్ లో ఎక్కడ చూసినా జనసంద్రంగా మారి కనిపించింది. ఈ దఫా నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందని పలువురు చర్చించుకోవడం కనిపించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి

సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ నియోజకవర్గం మహిళ అధ్యక్షులు సుజాత నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వన్ కౌడిపల్లి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్ వెల్దుర్తి మండలం అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి హత్నుర మండలం అధ్యక్షులు క్రిష్ణ ముధిరాజ్ రుస్తుంపెట్ ఎంపీటీసీ అశోక్,చింతల్ చెరువు ఎంపీటీసీ భాస్కర్ సర్పంచ్లు నర్సాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ హత్నుర మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం నర్సాపూర్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల నర్సింలు మాజీ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గం యుత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన తీన్మార్ మల్లన్న

హస్తం పార్టీలో మరింత జోష్

మేడ్చల్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని గతంలో ప్రకటించిన మల్లన్న

మాణిక్ రావ్ ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన తీన్మార్ మల్లన్న

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో పలు కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. పలువురు నేతలు పార్టీలు మారుతూ ఎన్నికల వేడిని మరింత పెంచుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఎక్కువవుతున్నాయి. తాజాగా చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జీ మాణిక్ రావ్ ఠాక్రే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ అబ్జర్వర్ బోస్ రాజు, సీడబ్ల్యూసీ సభ్యుడు గురుదీప్ సిప్పల్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని గతంలో తీన్మార్ మల్లన్న ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ లో చేరడం అనూహ్య పరిణామంగా చెప్పుకోవచ్చు. ఇంతకు ముందు హుజూర్ నగర్ ఉపఎన్నికలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన తీన్మార్ మల్లన్న ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈయనకు పెద్ద సంఖ్యలోనే ఓట్లు పడ్డాయి.

వాయిస్ టుడే
జనగాత్రం - మీనపత్రం
హైదరాబాద్
బుధవారం, 8 నవంబరు, 2023

వర్షంలో తుమ్మల ప్రచారం

ఖమ్మం (వాయిస్ టుడే): ఖమ్మం పట్టణం లోని వన్ టౌన్ లోని చెరువు బ్రదర్ , తుమ్మల గడ్డ, ప్రాంతాలలో స్థానిక మహిళలు,యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తుమ్మల కు స్వాగతం పలికి భారీ ర్యాలీ తీశారు. తుమ్మలగడ్డ ప్రాంతంలో ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో భారీ వర్షం కురిసింది. భారీ వర్షంలో కూడా ర్యాలీ కి వచ్చిన మహిళల ఉత్సాహాన్ని చూసి తుమ్మల వర్షంలో కూడా ప్రసంగించారు. తుమ్మల మాట్లాడుతూ ఇంతటి వర్షాన్ని కూడా లెక్కచేయకుండా నాకోసం వచ్చిన మహిళలకు స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు. ఈ సమయంలో వర్షం రావడం శుభ సూచకం. కాబట్టి రాబోయే 20 రోజులు ఎన్నికలకు సమయం ఉన్నప్పటికీ ఏమాత్రం తగ్గేదే లేదన్నట్టుగా కాంగ్రెస్ పార్టీని దీవించాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో ఎక్కువ శాతం మహిళలకే లాభం చేకూరే విధంగా ఉందని అన్నారు.

భారీ అనుచరగణంతో గంగుల నామినేషన్

కరీంనగర్ (వాయిస్ టుడే): కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ నామినేషన్ సందర్భంగా జై తెలంగాణ నినాదాలతో కరీంనగర్ వాడలు హోరెత్తాయి, చిన్నా, పెద్ద, పిల్లా, పాప, అవ్వ, అయ్యా స్వచ్ఛందంగా తరలివచ్చి భారీ ర్యాలీలో కరీంనగర్ ప్రజలు పాల్గొన్నారు. గుర్తుల గుర్తుంచుకో కారును గుర్తుంచుకో... అన్న గంగులను గుర్తుంచుకో అంటూ పాటలు పాడి స్టెప్పులు అభిమానులు వేసారు. అభిమానులతో పదం పాదం కలిపి మంత్రి ఉషారెత్తించారు. స్వచ్ఛందంగా తరలిన కిలోమీటర్ల మేర ప్రజా ర్యాలీతో గంగుల భారీ విజయం ఖాయమని పరిశీలకులు అంటున్నారు.

విపక్షాలు ఎన్ని ట్రిక్కులు వేసినా, బీఆర్ఎస్ గెలుపు ఖాయం

హైదరాబాద్ (వాయిస్ టుడే): అన్ని సర్వేలు బి ఆర్ ఎస్ గెలుపు ఖాయం చేశాయని, సీఎం కేసీఆర్ పాలనపై ప్రజలకు ఉన్న చెక్కుచెదరని విశ్వాసానికి ఇది నిదర్శనం అని మంత్రి హరీశ్ రావు అన్నారు. బుధవారం కోకాపెట్‌లోని మంత్రి నివాసం వద్ద అంబర్ పేటకు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్, బిజెపి ఎన్ని ట్రిక్కులు వేసినా వచ్చేది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే అని మంత్రి చెప్పారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి మోడల్ కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుంది అని చెప్పారు. పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. పార్టీలో చేరిన వారిలో, అంబర్పేట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బిల్దర్ ప్రవీణ్ , రాచర్ల భాస్కర్, నల్ల అనిల్ కుమార్, రజనీకాంత్, మధుసూదన్, రాజ్ కుమార్, సుభాష్ నాయక్, శివకుమార్, దినేష్ రేవల్లి, విన్ను, సాయికుమార్, జి సత్యనారాయణ, శివ, దుర్గాప్రసాద్, ఫిలిప్స్, మహమ్మద్ కాలిద్, బాలాజీ, నాగరాజ్, హర్షవర్ధన్, సాయి మనీష్, విట్టల్ ప్రవీణ్ డ్రైవర్, రాజేష్, శ్రీనివాస్, మరియు సూరజ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ సహకారంతో నాపై కేంద్ర సంస్థల దాడులు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పెను తుఫాన్‌లా విజృంభిస్తోందని కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకుని రావటం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇన్‌కంట్యాక్స్, ఈడీ దాడులు జరగబోతున్నాయని, బీఆర్ఎస్ , బీజేపీలు కాంగ్రెస్ పార్టీపై కక్ష కట్టి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే దానికి దాడులే నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌లో చేరిన తరువాత బీఆర్ఎస్ సహకారంతో కేంద్ర సంస్థలు నా మీద, నా కుటుంబం మీద, నా సంస్థలపై, నన్ను అభిమానించే వ్యక్తులు మీద దాడులు జరగబోతున్నాయి. సంస్థలు, వ్యవస్థలు మీ చేతిలో ఉన్నాయి. నన్ను ఇబ్బందులు పెడుతారని తెలుసు. మీరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలకు విశ్వసనీయత ఉంది కాంగ్రెస్ పార్టీ మీదనే. రాబోయే కొద్ది రోజులలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తొందరపడి నిర్ణయాలు తీసుకొవద్దని చెప్పుకొచ్చారు.

మీ దయా దాక్షిణ్యాల మీద ఎంపీ కాలేదు : కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతం అని కేసీఆర్ అనేక సభలలో గప్పాలు పలికారని, కాళేశ్వరం నిజ స్వరూపంపై కేంద్రం నివేదికలు ఇచ్చారని తెలిపారు. కేసీఆర్ కాళేశ్వరంలో అవినీతికి పాల్పడింది అనేది అర్థం అవుతుందన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ, సూదిమళ్లు ఎదో ఒక రోజు కూలిపోతాయన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకున్నారని చెప్పిన బీజేపీ ఇప్పుడు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఇంటరాగేషన్ ఎందుకు చేయలేదని అడిగారు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమైన డాక్యుమెంట్లు మాయం చేసే అవకాశం ఉందని, చర్యలు తీసుకోవాలన్నారు. కేసీఆర్ కుటుంబం అక్రమంగా లక్షల కోట్ల రూపాయలతో అధికారంలోకి మూడవ సారి రావాలని చూస్తున్నారన్నారు. దొరల పాలన వద్దని, ప్రజల పాలన కావాలన్నారు. దోపిడీ పాలన వద్దని, ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రజలు పోరాటం చేస్తున్నారని తెలిపారు. పడ్డ కష్టాలు పడ్డారని, 25 రోజుల తరువాత కష్టానికి ఫలితం రాబోతుందని అన్నారు. ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం రాబోతుందన్నారు. కురుక్షేత్రంలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. డబ్బు మదంతో వీర్రవీగటం లేదని, 2008లో కేసీఆర్ కుటుంబ ఆర్థిక పరిస్థితి అందరికీ తెలుసన్నారు. మీ దయా దాక్షిణ్యాల మీద ఎంపీ కాలేదు. మంత్రిగా లేను. ఒక వేలు చూపిస్తే నాలుగు వేళ్ళు మీకే చూపిస్తాయి. కొంత మంది పోలీసు అధికారులు బీఆర్ఎస్ పార్టీకి చెంచాలుగా నడుచుకుంటున్నారో దానికి ప్రతిఫలం అనుభవించాల్సి ఉంటుందన్నారు. మీ పరిధిలో పార్టీలకు అతీతంగా నడుచుకోవాలని హితవుపలికారు. ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ ప్రోగ్రామ్ ఈ నెల 15 తరువాత ఉంటుందని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.

మంత్రి గంగుల ఎన్నికల వివాదం

పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయన ఎన్నిక చెల్లదంటూ దాఖలైన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. 2018 ఎన్నికల్లో పరిమితికి మించి గంగుల కమలాకర్ ఎన్నికల ఖర్చు చేశారంటూ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం సరైన ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను కొట్టివేసింది. మరోవైపు గంగుల ఎన్నికను రద్దు చేయాలంటూ భాజపా ఎంపీ బండి సంజయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు గురువారం విచారణ చేపట్టనుంది.

యువతిని హతమార్చిన తల్లి, అన్న

అనంతపురం (వాయిస్ టుడే): అనంతపురం జిల్లాలోని గార్లదిన్నె మండలం కోటంక గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. నచ్చిన వాడిని చేసుకుంటానని చెప్పిన యువతి పట్ల వారి కుటుంబసభ్యులు ఘోరంగా ప్రవర్తించారు. కన్న కూతురని చూడకుండా తల్లి, సోదరుడు కలిసి హత్య చేశారు. కోమల (17) అనే యువతిని చితకబాది గొంతుకు చున్నీ బిగించి మరీ తల్లి, సోదరుడు హత్య చేశారు. చంపిన తర్వాత నిందితులిద్దరూ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. పెళ్లి సంబంధమే హత్యకు దారి తీసినట్లు తెలుస్తోంది. కుమార్తె పెళ్లి చేసే విషయంలో కుటుంబసభ్యుల మధ్య గొడవ చోటు చేసుకుంది. పెద్దలు చూసిన సంబంధం కాకుండా నచ్చిన వాడిని చేసుకుంటాను అంటూ 17 ఏళ్ల మైనర్ బాలిక గొడవ పడింది. దీంతో కోపంతో ఊగిపోయిన తల్లి, సోదరుడు కలిసి యువతిని దారుణంగా చంపేశారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భారాస, కాంగ్రెస్ పార్టీల డీఎన్ఏల్లో బీసీలపై వ్యతిరేకత : బండి సంజయ్

కరీంనగర్ (వాయిస్ టుడే): భారాస ప్రభుత్వం యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తోందని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆరోపించారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భారాస, కాంగ్రెస్ పార్టీల డీఎన్ఏల్లో బీసీలపై వ్యతిరేకత ఉందన్నారు. బీసీ, దళితులను సీఎం అభ్యర్థిగా భారాస ప్రకటిస్తుందా అని సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపిస్తే భారాసకు అమ్ముడుపోతారన్నారు. భారాస నుంచి విముక్తి పొందాలంటే భాజపాను గెలిపించాలని ఆయన కోరారు. రెండురోజుల క్రితం కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

వినయ్ భాస్కర్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

వరంగల్ (వాయిస్ టుడే): వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ గెలుపు కోసం కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గంలోని 6, 7, 31, 50, 51, 60 డివిజన్లో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు పారిశ్రేణులతో కలసి ఆయన డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి తెలంగాణ ప్రభుత్వం అమలు జరుపుతున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమమీ ఏజెండాగా పని చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతున్నారని ఆయన అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా కావలసినంత అభివృద్ధి జరుగుతుందని ఈ ఎన్నికలలో ప్రజలు వినయ్ భాస్కర్ కు ఓటేసి గెలిపిస్తారన్న విశ్వాసాన్ని సుందర్ రావ్ యాదవ్ వ్యక్తం చేశారు. తనకు కేటాయించిన ఆరు డివిజన్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీ విధానాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని కూడా చైర్మన్ అన్నారు. తన డివిజన్లో మెజారిటీ ఓట్లను పొందటం ఖాయమన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ మట్టిలో పుట్టి పెరిగిన బిడ్డనే.... ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా

అభివృద్ధి,సంక్షేమం,సేవ నా ప్రధాన ఏజెండాలు

బీసీ బిడ్డగా నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిల్చున్నా

వేయి కోట్లతో మంథని రూపురేఖలు మార్చేలా కృషి చేస్తా

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని (వాయిస్ టుడే): ఈ మట్టిలో పుట్టి పెరిగిన బిడ్డగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. బుధవారం మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించి బయటకు వచ్చిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి, మామూలు కుటుంబంలో పుట్టిన బీసీబిడ్డగా నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నానని అన్నారు. మంథని నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులుపెట్టాలంటే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఇప్పటికే తాను ఈ ప్రాంత ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధితో పాటు తన తల్లిపేరున స్థాపించిన ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించానన్నారు. సంక్షేమ, అభివృద్ధి, సేవ నా ప్రధాన ఏజేండాలని ఆయన అన్నారు. తొమ్మిదేండ్లుగా మంథని నియోజకవర్గాన్ని తన కుటుంబంగా బావించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. సబ్బండ వర్గాల అభివృద్ధే తన లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని అన్నారు. బీసీ బిడ్డగా నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిల్చున్నానని, ప్రజలు ఆశీర్వదించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనీఫెస్టోలో పొందుపర్చిన ప్రతి పథకం గొప్పవని, కేసీఆర్ బీమా, ఫించన్‌ల పెంపు, సౌభాగ్యలక్ష్మి ద్వారా ప్రతి మహిళకు రూ.3వేలు, ఇలా ఇంకా అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని, ఈ పథకాలతో పాటు తన సొంతంగా సేవలు అందిస్తామన్నారు. ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మంది పేద బిడ్డలు ఉన్నత చదువులు చదువుకునే ఆరాటం ఉన్నా అవకాశం లేక చదువుకు దూరం అవుతున్నారని, అలాంటి వారికి హైదరాబాద్‌లో రెండు హస్టల్‌లు ఏర్పాటు చేసి పైసా ఖర్చు లేకుండా పై చదువులు చదివించే బాధ్యత తీసుకుంటానన్నారు. అంతేకాకుండా ఆడబిడ్డలకు గతంలో సామూహిక వివాహాలు జరిపించినట్లుగానే మంథని, కాటారంలలో ఆడబిడ్డకు మేనమామనై వివాహం జరిపిస్తానన్నారు. గృహలక్ష్మిపథకం ద్వారా ఇళ్లు మంజూరీ చేయించి ఆ ఇంటి నిర్మాణంలో కొంత సాయం చేసి దగ్గరుండి పూర్తి చేయించి గృహ ప్రవేశం చేయిస్తానని ఆయనహామీ ఇచ్చారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ వేయి కోట్లు ప్రకటించారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వేయికోట్లతో మంథని రూపు రేఖలు మార్చుతానన్నారు. గిరిజనులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో గిరిజనుల సంక్షేమం కోసం ఐటీడీఏ ఏర్పాటు చేయిస్తానని, మంథని మండలం ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణంతో పాటు అనేక సమస్యలు తీర్చుతానని ఆయన అన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని, బీసీ బిడ్డగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన అవకాశాన్ని బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలు ఆలోచన చేసి ఆదరించాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదన్నారు. కేవలం రాజకీయంగా ఎదిగినోళ్లను, ప్రతిపక్షాలను రాజకీయ సమాధి చేయడంలో మాత్రమే రికార్డు కొట్టారని ఆయన ఎద్దేవా చేశారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఈ ప్రాంత అభివృద్ధిని పేదోళ్లకు తనవంతుగా సేవ చేసి చూపించానని ఆయన గుర్తు చేశారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన వాళ్లకు అవకాశం ఇస్తె ఎలా అభివృద్ధి చేస్తారో మీరే చూశారని, అభివృద్ధి, సేవలు మీ కళ్ల ముందే కనబడుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ సభ సక్సెస్‌కు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి మరువలేనిదని, సమిష్టిగా ప్రజలను తరలించడంలో ఎంతో కష్టపడ్డారని ఆయన కొనియాడారు. నియోజకవర్గ ప్రజలు సైతం బీసీ బిడ్డను కాపాడుకోవాలని బారీగా తరలివచ్చి ఒక మంచి సందేశం ఇచ్చారని, అంచనాకు మంచి ప్రజలు తరలిరావడం ఆనందంగా ఉందన్నారు.